# వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా


(1994 లో సంస్థాపించబడిన లాభాపేక్ష లేని తెలుగు సాహిత్య మరియు ధార్మిక సంస్థ)

Vanguri Foundation of America, Inc. 3906 Sweet Hollow Court, Sugar Land, TX. 77498

vangurifoundation@gmail.com : Phone: +1 832 594 9054


---

# 30వ ఉగాది ఉత్తమ రచనల పోటీ విజేతల ప్రకటన

**ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు,**

"**విశ్వావసు**" **నామ సంవత్సర ఉగాది** (మార్చి 30, 2025) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన 30వ ఉగాది ఉత్తమ రచనల పోటీ లో ఈ క్రింది రచనలు ఉత్తమ రచనలుగా ఎంపిక కాబడ్డాయి.

విజేతలందరికీ మా హృదయపూర్వక అభినందనలు. అమెరికా, కెనడా, భారత దేశం, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజీలండ్, ఖతార్, చెకొస్లొవేకియా, అబుదాబి, బోస్ట్వానా, దుబాయ్ తదితర ప్రాంతాల నుండి ఈ పోటీలో పాలు పంచుకుని, విజయవంతం చేసిన రచయితలకు మా ధన్యవాదాలు.

చేయి తిరిగిన రచయితలు, ఔత్సాహిక రచయితలూ అనేక మంది ఈ పోటీ కాని పోటీలో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్ని రచనలకూ సర్వహక్కులూ రచయితలవే. బహుమతి పొందిన రచనలు, ప్రచురణకి అర్హమైన రచనలు కౌముది.నెట్, సిరిమల్లె.కామ్ ( https://koumudi.net/ , https://sirimalle.com/ ) మొదలైన పత్రికలలో ఆయా సంపాదకుల నిర్ణయానుగుణంగా ప్రచురించబడతాయి.

న్యాయ నిర్ణేతలకి అభివాదాలతో, పోటీలో పాల్గొన్న రచయితలకి ధన్యవాదాలతో, విజేతలకు అభినందనలతో,

భవదీయులు

శాయి రాచకొండ, దీప్తి పెండ్యాల, వంగూరి చిట్టెన్ రాజు

# ప్రధాన విభాగం (30వ సారి పోటీ)

## ఉత్తమ "కథానిక"

విజేతలు

1. "కాంతా విరహగురుణా"- పాణిని జన్నాభట్ల (Boston, MA,)

   ($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)

   కాళిదాసు మేఘదూత పద్యం నుంచే ఎన్నుకున్న సందర్భోచితమైన పేరు, ఆసక్తికరమైన కథా గమనం, వాక్యాలలో మెరుపు, అలవోకగా సాగిన అందమైన శైలి, అనూహ్యమైన ముగింపుతో అల్లిన కథ.

2. "నల్లమల్లె చెట్టు" - గౌతమ్ లింగా (Johannesburg, South Africa)

   ($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)

   సంఘం చట్రం నిర్దేశించిన ఒక్కో మెట్టూ ఎక్కుతూ, ఒకటి ఏ కారణంతోనయినా ఎక్కనివారిని పొడిచి, పొడిచి సాధించే లోకరీతి బాగా చూపించి, ముగింపు అకస్మాత్తుగా కాకుండా, వాస్తవానికి దగ్గరగా చూపించిన కథ.

ప్రశంసా పత్రాలు

1. 'లూసఫర్' -నిర్మలాదిత్య (భాస్కర్ పులికల్), Tampa, FL

   గడియారం మీదుగా తిరుగుతూ తాత్వికంగా సాగిన ఓ మనీషి కథ. విభిన్న వ్యక్తిత్వాలని, భావనలలో వైరుధ్యాలని, వైయుక్తమైన పరిణతితో కూడిన దృక్కోణాలని సమాంతరంగా చూపిన ఈ కథ అర్థవంతమైన ముగింపుతో చదువరులని ఆకట్టుకునే కథ.

2. 'తెలివి' - మురళీశ్రీరాం టెక్కలకోట, Frisco, TX

   ఏఐ (AI) దరిమిలా మనల్ని ముంచెత్తుతున్న తరుణంలో అంతర్లీనంగా లేవనెత్తిన సందేహాలు, భయాలు, తులనాత్మకంగా సూచించిన పరిష్కారాలతో ఈనాటి అవసరాలని ప్రతిబింబించే కథ.

## ఉత్తమ "కవిత"

విజేతలు

1. "వర్ణాక్షరం" - గౌతమ్ లింగా (జొహానెస్ బర్గ్, దక్షిణ ఆఫ్రికా)

   ($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)

   "నిశ్శబ్దంలో మహా శబ్దాన్ని వినగలిగే కవిత్వ నిర్వచన, నిర్దేశం చేసిన కవిత"

2. "కృత్రిమ మేధా వికూజనము" — స్వాతి శ్రీపాద (Detroit, MI),

   ($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)

   "ఊహ ఉనికిని స్కాన్ చేసి నగ్నంగా ఊరేగిస్తున్న సంబరం", డిజిటల్ రాక్షస విలాస కేళి" అంటూ చొచ్చుకు పోతున్న కృత్రిమ మేధ విస్ఫోటనానికి అద్దం పట్టిన కవిత.

ప్రశంసా పత్రాలు

1. "దయాస్పోరా ఉగాది పచ్చడి"- సావిత్రి మాచిరాజు, Edmonton, Canada

   "దయాస్పోరా జీవితం లోని షడ్రుచుల మేళవింపు, అనునిత్యం ఉగాది పచ్చడి సేవింపు" అని చమత్కరించిన కవిత".

2. "చెప్పిన మాట వింటా!"- అమృత వర్షిణి, Parker, CO, USA

   "తూర్పున ఉదయించే సూర్యుడు నా కోసం పడమరలో ఉదయించడు ఎందుకని?" - ఒక ఆడ పిల్ల ఆవేదనకి కవితావేశం

## “మొట్ట మొదటి రచనా విభాగం” (17వ సారి పోటీ)

### నా మొట్టమొదటి “కథ”

విజేతలు

1. **‘ప్రత్యూష రాగం -కైలాస్ పులుగుర్త’ – హైదరాబాద్,**

   **($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)**

   **“మొదటి కథలోనే సున్నితమైన కథాంశాన్ని అనువైన భాష, సరైన వాక్యనిర్మాణం, నిర్మాణాత్మక ముగింపుతో చదివించే కథ”**

2. **“మనో నిశ్చలత” – సీతా సుస్మిత, మద్దిపాడు గ్రామం, ఒంగోలు , (ప్రశంసా పత్రం)**

   **“బామ్మ పాత్ర ద్వారా సానుకూల దృక్పథం, నిశ్చలత చూపిన తీరు ఆకట్టుకుంటుంది. ముగింపులోనూ స్థిరత్వం, మూల కథతో సంధానం మెప్పించే కథ”**

3. **“మంకెన పూలు” -సుజాత గొడవర్తి, అశ్వాపురం, తెలంగాణా (ప్రశంసా పత్రం)**

   **మొదటి కథయినప్పటికీ కుదురుగా సాగిన కథనం, వాక్యనిర్మాణం, ముగింపు ప్రశంసనీయం.”**

### నా మొట్ట మొదటి “కవిత”

విజేతలు

1. **“ఇంకెంత కాలమని?” కరిపె రాజ్ కుమార్, ఖానాపూర్, నిర్మల్ జిల్లా, తెలంగాణా**

   **($116 నగదు పారితోషికం, ప్రశంసా పత్రం)**

   **“వర్షాగమనానికి ఆశగా ఎదురుచూసే ప్రకృతిని హృద్యంగా, కొంత కరుణాత్మకంగా వర్ణించే కవిత”**

2. **“అచ్చం నాలానే” -మళ్ళ కారుణ్య కుమార్, అమ్మవారి పుట్టుగ (గ్రామం), శ్రీకాకుళం**

   **“నిస్సారమైన మట్టి రేణువులతో కూడిన ధూళిలో తనను అవహేళన చేసే తన ప్రతిరూపం, పారే వాన నీటిలో ఆశావహంగా మారే పరిణామాన్ని వర్ణించే కవిత”**

3. **“వయసు ఒక అనిరిర్ధారిత సంఖ్య” - ప్రొఫెసర్ దుర్గా శశికిరణ్ వెల్లంచేటి, Bangalore, India**

   **“ప్రతి మనిషికి ఆత్మ నిర్భరతా శిక్షణ అవసరాన్ని సూచిస్తూ, వయసుతో నిమిత్తం లేకుండా దానికోసం నడుం బిగించాలనే నిశ్చయానికి వచ్చిన వనిత పయనాన్ని వర్ణించే కవిత.”**

-000-